# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

## మహబూబ్‌నగర్

బుధవారం | అక్టోబర్ 30. 2024 | www.navatelangana.com




## జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని,క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా క్రీడా మైదానం లో జరుగుతున్న 43 వ తెలంగాణ జూనియర్ ఇంటర్ డిస్టిక్ కోకో ఛాంపియన్ షిప్ పోటీలకు రెండవ రోజు ఆయన పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. మహబూబ్ నగర్ జిల్లాకు పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్, జిల్లా కోకో అధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, కౌన్సిలర్లు యాదగిరి గౌడ్, ఖాజా పాషా, మోతిలాల్, చిన్న, కోకో అసోసియేషన్ సభ్యులు విలియం, కృష్ణైణమూర్తి, కురుమూర్తి గౌడ్,యు.శ్రీనివాసులు, ఆర్. బాల రాజయ్య, మధు కుమార్, డివైఎస్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నత్త నడకగా కాజిపేట్ వంతెన పనులు

- ది కాలమైనా పూర్తికాని వంతెన
- వేసిన డబల్ రోడ్డు గుంతల భయం
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే జరుగుతున్నపనులు



నవతెలంగాణ-బాలానగర్

జడ్చర్ల నియోజకవర్గంలోని బాలానగర్ మండల జాతీయ రహదారి నుంచి ఈరన్నపల్లి రోడ్డు వరకు 13 కిలోమీటర్లకు రూ. 11 కోట్ల 50 లక్షల విలువ చేసే డబుల్ రోడ్డు పనులకు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. జడ్చర్ల అమ్మ కాంట్రాక్షన్ లక్ష్యం వలన కాజ్వేవన్ పనులు నిలిచిపోయాయి.వేశానన్న డబల్ రోడ్డు, బీటీ రోడ్డు పనులు ఇప్పటికే గుంతలమయం మారాయి. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించు కోని పాపాన పోలేదని గ్రామస్తులు తెలిపారు. కాంట్రాక్టర్ ఇంజనీర్ ఇటీవల జిల్లాలో భారీ వర్షాల కారణంగా వాజ్వే వంతెన కింద రోడ్డు తెగిపో యింది.దింతో వాహనదారులుఅనేక ఇబ్బందులు పడ్తున్నారని తెలిపారు. అదే విధంగా ఏకలవ్య గురుకుల పాఠశాల వద్ద మరమ్మతుల కోసం తాత్కాలికంగా మరమ్మతులు భారీ వాహనాలు రావడంతో విద్యుత్ స్తంభాలకు తగిలి ప్రమాదం పొంచి ఉన్నదని స్థానికులు అంటున్నారు.

## 8న బీసీ కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ

నవతెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సం స్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల నుంచి అభ్యర్థనలు స్వీకరించేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ నేతృత్వంలోని సభ్యుల బృందం నవంబర్ 8న మహబూబ్ నగర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయంలో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించ నున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో బీసీ సంఘాల ప్రతినిధులతో బీసీ కమిషన్ పర్యటన కమిషన్ విధి విధానాలు వివరించారు.నవంబర్ 8 కమిషన్ నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ లో బాగంగా హెల్ప్ డెస్క్,రిజిస్ట్రేషన్ టీమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.హెల్ప్ డెస్క్ కమిషన్ విచారణ,రిజిస్ట్రేషన్ ఫారం.లు అంద జేయడం జరుగుతుందని తెలిపారు.సమావేశంలో బీసీసంక్షేమ శాఖ అధికారిణి ఇందిర పాల్గొన్నారు.

## జీపీకి కంప్యూటర్ బహుకరుణ

నవతెలంగాణ -జడ్చర్ల



గ్రామపంచాయతీకి కంప్యూటరును పరిశ్రమ యజమాన్యం బహుకరించారు. జడ్చర్ల మండలవిద్యా వనరుల కేంద్రం ఆవరణలో బీసీ జాగృతి సేన ముఖ్య నాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.సమగ్ర కుటుంబ సర్వే లో 54అం శాలతో కూడిన ఫార్మాట్ ను పూర్తి చేయడానికి 150 కుటుం బాలకు ఒక అధికారి ని నియమించడం ద్వారా సమగ్ర కుటుంబ సర్వే చేయడం అసాధ్య మన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా సర్వే వివరాలను దాచకుండా సకాలంలో సమగ్ర కుటుంబసర్వే వివరాలనుబయి గ్గతంచేసి కనీసమౌలిక వసతులకు నోచుకోని కుటుంబాలఅభివృద్ధికి సహకారం అందించాలన్నారు.విద్యా,ఉపాధి రంగాలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ లు కల్పించాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో ఆందో ళన కార్యక్రమాలు చెప్పడ తామని రాష్ట్ర ప్రభుత్వాని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో మండలఅధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, ప్రధానకార్యదర్శి గొడుగు నర్సిములు,నియోజకవర్గం ప్రధానకార్యదర్శి లింగం పేట్ శేఖర్,కార్మికవిభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్ , నాయకులు బీమ్ రాజు మండలవర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, మండలకార్యదర్శిసురబిరఘు,పట్టణఅధ్యక్షులు శివ రాములు ,ప్రచార కార్యదర్శి రాములు సహాయకార్యదర్శి చెన్నయ్య, శివ శంకర్, పట్టణ ప్రధానకార్యదర్శి వెంకటేష్, నరేందర్, జహంగీర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## గుండేడు జీపీకి కంప్యూటర్ బహుకరణ

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని గుండేడు గ్రామపంచాయతీలో గల బాబా డ్రైఫ్రూ చంద్ర కంటైనర్ యజమాన్యం గ్రామ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి గ్రామ పంచాయతీకి కంప్యూటర్ కావాలని యజమాన్యాన్ని కోరారు. ఆయన స్పందించి మంగళవారం గ్రామపంచాయతీకి 70 వేల రూపాయల విలువచేసే కంప్యూటర్‌ను పంచాయితీకార్యదర్శి గ్రామ పెద్దలకు అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ భర్త చెన్నారెడ్డి, మాజీ వీఆర్వో వెంకట్ రెడ్డి, స్టార్ కనెక్షన్ శ్రీనివాస్, చిట్యాల శంకర్. పరిశ్రమ యజమాన్యం సిబ్బంది ఉన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండల కేంద్రనికి చెందిన ఇడిగి నర్సింహులు గౌడ్(65), అగ్రహారం పొట్లపల్లి గ్రామ పంచా యతీలో ముష్టి బుచ్చమ్మ (78) అనా రోగ్యంతో మర ణించారు. బీఆర్ఎస్‌యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి విషయం తెలుసు కున్నారు. నర్సిం హులు గౌడ్ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందిం చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ హన్మగాళ్ల నర్సింహులు, మాజీ ఉపసర్పంచ్ అల్లె శ్రీనివాస్, వట్టెం సత్తయ్య, నజీమ్ బేగ్, హరీష్, మంగలి యాదగిరి, విష్ణు, బాను ప్రకాశ్ , భరత్ రెడ్డి, శ్రీరాములు, ఖదీర్, సురేందర్, నారాయణరెడ్డి, శ్రీను, అంజనేయులు, యాదగిరి, తిరు పతిరెడ్డి, యాదయ్య, చెన్నయ్య, యాదగిరి, చెన్నయ్య గ్రామస్తులు బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

నవతెలంగాణ- నవాబ్ పేట



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ముసాయిదా ఓటర్ల జాబితాను తహశీల్దార్ శ్రీనివాసులు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ళ నిండిన యువతీ యువకులు ఓటరు నమోదు చేసి సంబంధించిన అధికారులకు అందజేయాలని సూచించారు. ఓటరు జాబితాను సంబంధించిన గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంచామని ఓటరు గుర్తింపు కార్డు లో తప్పు ఒప్పులు ఉంటే మరోసారి సరిచేసుకునేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు.ఓటరు నమోదు సంబంధించిన వివరాలను మీ మీ గ్రామానికి చెందిన బూతు లెవెల్ అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో మండల గిర్దావార్ , సిబ్బంది బాల్‌రాజు తదితరులు ఉన్నారు.

# దీపావళికి రాని ఇందిరమ్మ ఇండ్లు

- చక్రం తిప్పనున్న అధికార పార్టీ నాయకులు
- కమిటీలు వేశారు... ఖరారు మరిచారు
- రూపకల్పనలోనే తలమునకలు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇందిరమ్మ కమిటీలు వేసి ఇండ్ల పంపిణీకి అధికారులు సిద్ధం అయ్యారు.గతంలో గాకుండా ప్రత్యేక యాప్‌ద్వార ఇండ్లను పంపిణీ చేయాలని చూస్తోంది. ముఖ్యంగా ఒక్కో ఇంటికి 10 మందికి పైగా దరఖాస్తు చేసు కున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇండ్లను కేటాయించలేదనే విమర్శలు ఉన్నాయి. కేటా యించిన ఇండ్లకు సైతం ఇప్పటి వరకు లబ్ధిదారులను ఎంపిక చేయలేదు. దీపావళి నాటికి లిస్టులను తయారు చేయకపోవడం వల్ల లబ్ధిదారులలో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలను వేశారు. లిస్టులో కాంగ్రెస్ నాయకులు, వారి కటుంబాలకు చెందిన వారినే ఎంపిక చేశారన్న విమర్శలు ఉన్నాయి. పంచాయితీ గ్రామాలలో పంచాయితీ కార్యదర్శి, వార్డు ,సర్పంచు, ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ



కమిటీగా ఉంటారు. ఇందిరమ్మ కమిటీ పూర్తిగా రాజకీయ రంగు పులుముకునే అవకాశాలు ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 9450 ఇందిరమ్మ ఇండ్లను కెటాయించింది. కాంగ్రేస్ ప్రభుత్వం చేసిన సర్వే సందర్భంగా 63441 మంది ఇంటి కోసం దరఖాస్తులు చేసుకున్నారు. నాగర్ కర్నూల్‌లో 13960 ఇండ్లను ఇవ్వగా 50232 మంది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. గద్వాల లో 10550 ఇండ్లు రాగా 27,165 మంది , వనపర్తిలో 6232 ఇండ్లకు 33,300 మంది నారాయణపేట జిల్లాలో 6509 ఇండ్లకు 40, 581 మంది దరఖాస్తులు చేసుకున్నారు.

**గతంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో**

కాంగ్రేస్ అధికారంలో ఉన్న సమయంలో నాలుగు సార్లు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది. అందులో అనేక అవినీతి అక్రమాలు జరిగాయనే విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా ఒక్కోకరికి 10 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి డబ్బులు తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇంటి నిర్మాణం లేకుండానే బిల్లులు ఎత్తుకున్నారు. బీనా మీలు, నిర్మించుకున్న ఇంటికి బిల్లులు తీసుకున్న సందర్భాలున్నాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కారాదని పారదర్శకంగా ఇండ్లను నిర్మించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

> దీపావళి నాటికి రాజకీయాలకు అతీతరంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల లిస్టును ప్రకటిస్తాం. అర్హులైయిన ప్రతి పేదోడికి సొంత ఇంటి నిర్మాణం జరిగేలా చూస్తాం. ఇప్పటికే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని ఎమ్మెల్యేలు, మంత్రులు చెబుతున్నారు. ఇందిరమ్మ కమిటీల తీరుతెన్నులను పరిశీలిస్తే.. కాంగ్రెస్ కమిటీలను తలపిస్తున్నాయి. గతంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలు మరోసారి పునరావృతం కారాదని ప్రజలు కోరుతున్నారు. దీపావళికి ఇస్తా మన్న ఇండ్ల పంపీణీపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవినీతి అక్రమాలకు చోటు లేకుండా చూడాలని పలు పార్టీలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

**రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల చేయాలి.**



జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బాగంగా లబ్ధిదారుల ఎంపిక రాజకీయాల కతీతంగా జరగాలి. గతంలో జరిగిన పొర బాట్లు పునరావృతం కారాదు. పూర్తి స్థాయిలో పారదర్శకంగా ఉండాలి. ముఖ్యంగా దీపావళి లోగా ఎంపిక పూర్తి చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు కనీసం లబ్ధిదారుల ఎంపిక చేయకుండా నాన్చుతున్నారు.

**ఎ. రాములు,**
**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్**

## నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటీ సర్వే

- నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను చేయాలి
- కలెక్టర్ ను ఆదేశించిన ఉపముఖ్యమంత్రి భట్టి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వ హణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, బీసి ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. . సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలన్నారు.నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలన్నారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేశామన్నారు. ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టికర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావు లు,జడ్పీ సీఈఓ వెంకట రెడ్డి, సీపీఓ రవీందర్, డీపీఓ పార్థ సారథి, జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించవలసిన పెండింగ్ ఉపకార వేతనాలు తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు.మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాల నుంచి పాత విద్యాశాఖ కార్యాలయం, ఎర్ర సత్యం చౌరస్తా మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడే ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా 2019 నుంచి 2024 వరకు దాదాపు 8 వేల కోట్లకు పైగా స్కాలర్‌షిప్‌లు బకాయిలు ఉన్నాయన్నారు.పేద విద్యార్థులు స్కాలర్‌షిప్‌పైనే ఆధారపడి చదువు తున్నారని గుర్తుచేశారు. స్కాలర్‌షిప్‌లు రాకా చాలామంది విద్యార్థులు విద్యకు దూరమైన పరిస్థితి కనబడుతున్న ఈ రాష్ట్రం ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు.అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లాకు దాదాపు 11వందల కోట్లు రావల్సింది. కానీ ఇప్పటికి రాలేదన్నారు.తక్షణమే రాష్ట్రప్రభుత్వం స్పందించి స్కాలర్‌షిప్ విడుదల చేయాలని కోరారు. అదే విధంగా అద్దె భవనంలో నడుస్తున్న గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు.తక్షణమే మెస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచి విద్యార్థుల కు న్యాయం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ ఉపాధ్యక్షుడు నందు, శ్రీనాథ్, నాయకులు బన్నీ, మధు, సాయి, పాల్గొన్నారు.

## జిల్లాకు విద్య గోల్డెన్ సమయం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లా కు ఇది విద్య గోల్డెన్ సమయము అని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం పాలమూరు విశ్వ విద్యాల యానికి అనుబంధంగా మంజూరైన ఇంజనీరింగ్ లా కాలేజీల స్థల పరిశీలించిన అనం తరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నాయకుల మాదిరిగా మాటలు చెప్పే వారిని కాదని జిల్లా విద్య అభివృద్ధి కోసం ఒక అటెండర్ మాదిరిగా డిస్క్ టు డెస్క్ తిరిగి పాలమూరు విశ్వ విద్యాల యానికి అనుబంధంగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల మంజూరు చేయించానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 100 కోట్ల తీసుకు వచ్చేందుకు ఈ తొమ్మిది నెలల పాటు ఎంతో కృషి చేశానన్నారు.

తెలంగాణలో జేఎన్టీయూ, పియు, కాకతీయ యూనివర్సిటీ సరసన పాలమూరు యూని వర్సిటీని నిలబెట్టడమే నా లక్ష్యమని తెలి పారు. యూనివర్సిటీ పరిపుష్టిత కోసం అన్ని రకాల అను బంధ కోర్సులు, కళాశాలలు ఏర్పాటు చేసి నాణ్య మైన విద్యను అందించినప్పుడే రేటింగ్ గుర్తింపు వచ్చి కేంద్ర గ్రాండ్స్ వస్తాయని తెలిపారు. బుధవారం పాలమూరు విశ్వ విద్యాల యంలోని ఈ పట్టణంలోని విద్యావేత్తలు విద్యా సంస్థల అధినేతలతో ముఖ్యమంత్రి అభినందన సభ నిర్వహిస్తున్నామని అందరూ పాల్గొని పలు సూచనలు చేయాలని తెలిపారు. త్వరలోనే ముఖ్య మంత్రి చేతిలో మీదుగా రెండు కళాశాల బిల్డింగులకు శంకుస్థాపన చేయించి వచ్చే ఏడాది నుండి క్లాసులు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వారు వెల్లడించారు.ఈ విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి , మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి మున్సిపల్ వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలి

నవతెలంగాణ నవాబ్ పేట

దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలని ఎస్సై విక్రమ్ అన్నారు. ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దీపావళి పండగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ జానకి ఐపీఎస్ తెలిపారని ఎస్సై విక్రమ్ మండల ప్రజలకు సూచించారు. దీపావళి పండగ సందర్భంగా బాణాసంచా విక్రయాల విషయంలో పలు ముఖ్యమైన మార్గదర్శకాలు జారీ చేశారని అను మతులు పొందిన బాణాసంచా దుకాణాలు మాత్రమే కార్యకలాపాలు కొనసాగించాలి.లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనుమతి తీసుకోవడం తప్పనిసరి బాణాసంచా విక్రయదారులు తమ దుకాణాలకు పోలీసులు, ఫైర్ డిపార్ట్మెంట్ ఇతర సంబంధిత శాఖల నుండి అనుమతులు పొందడం తప్పనిసరి.అనుమతులు లేకుండా దుకాణాలు నిర్వహించడం చట్టప్రకారం దోషకార్యం కింద పరిగణించబడుతుంది.

**భద్రతా ప్రమాణాలు పాటించాలి**

బాణాసంచా దుకాణాలు స్థానిక అధికారులు సూచించిన భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి. ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఇమర్జెన్సీ గ్యాంగ్ వేలు మరియు ఇతర భద్రతా సౌకర్యాలను కలిగి ఉండాలి.అనుమతులు లేని లేదా భద్రతా ప్రమాణాలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పట్టణ, గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మహబూబ్ నగర్ పట్టణ పరిసర ప్రాంతాలు గ్రామాల్లో ఉన్న బాణాసంచా విక్రయ దుకాణాలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని అక్కడ అనుమతులు లేకుండా దుకాణాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అగ్ని ప్రమాదాల ప్రమాదం ఉండే ప్రాంతాలకు దూర ంగా ఉండాలని సూచించారు.అగ్నిమాపక సేవలు అందు బాటులో దీపావళి సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరిగితే తక్షణమే సమీప అగ్నిమాపక కేంద్రాలను సంప్రదించాలని ఎస్పీ తెలిపారని పండుగను సురక్షితంగా జరుపుకోవాలని కోరుకుంటున్నానని ఎస్సై విక్రమ్ స్పష్టం చేశారు.

## పరిశుభ్రతతోనే రోగాలు దూరం

- ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు

నవతెలంగాణ- మిడ్జిల్



ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పారిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు విద్యార్థులకు సూచించారు. సేవాలాల్ మహారాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడల శాఖ మై భారత్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర పారామెడికల్ కళాశాలలో మంగళవారం స్వచ్ఛభారత్ నిర్వ హించారు ఈ కార్యక్రమానికి ఎస్సై ముఖ్య పాల్గొని మాట్లాడారు.ప్రతి ఒక్కరం పరిసరాలు శుభ్రం చేసుకోవాలన్నారు.తడిచెత్త,పొడిచెత్తపై అవగాహన పెంచు కోవాలన్నారు. శివలాల్ మారాజ్ యువజన సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ పవర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు స్వచ్ఛ్ భారత్ కిట్స్ డైరీ,టోపీలు,పెన్నుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ కళాశాల అధ్యాపకులు, పెద్దగుండ్లతండా తిరుపతి రాథోడ్, రమేష్ నాయక్, కానిస్టేబుల్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బంద్ కు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు

- పలువురు ముస్లిం సంఘాల ప్రతినిధులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

హల్లా చివరి దూత మహ్మద్ ప్రవక్త (స.అస)పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా-కేంద్రం లో 'మంగళవారం చేపట్టిన బంద్ విజయవంతమైనట్లు పలువురు ముస్లిం సంఘాల ప్రతినిధులు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ లోవారు విలేకరులతో మాట్లా డుతూ మానవతామూర్తి మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలను చేస్తున్న వారిపై ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సమాజంలో మతవిద్వేషాలను రెచ్చగొట్టడానికి కొంతమంది. వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. వ్యాఖ్యలు చేస్తున్న వారిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆలిండియా సున్ని ఉల్మా మషాయఖ్ బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మొహ సిన్ పాషా ఖాద్రీ, మిల్లీ మహజ్ చీఫ్ ప్యాట్రన్ ఖాజా ఫయాజుద్దీన్ అన్వర్ పాష, కన్వీనర్ ఖుద్దూస్ బేగ్, ముస్లిం సంఘాల ప్రతినిధులు అబ్దుల్లా సున్నీ, సాధిక్ మొహియొద్దీన్, అబ్దుల్ మొయిజ్, మతీన్ ఉర్ రహెమాన్, అహ్మద్ సనా, నూరుల్లా ఖాన్, మోసీన్, తయ్యబ్ బాష్వార్, అజీజ్ మాదుమ్, సాజిద్, హాఫిజ్ అమీర్ నక్షబంది, అబెద్ మొహియొద్దీన్, అబ్దుల్ రహెమాన్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సర్కార్ చెబుతున్న.. వికసిత్ భారత్ పచ్చి బూటకం : సీపీఐ

**మహబూబ్ నగర్ :** మోడీ సర్కార్ చెబుతున్నా వికసిత్ భారత్ పచ్చి బూటకమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం.బాల నరసింహ తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో (సిపిఐ)మహబూబ్ నగర్ జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎం.బాల నరసింహ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పూటకో మాయా మాటలు చెబుతూ దేశ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. దేశంలో బిలియన్స్ కుబేరులు పెరిగిపోతున్నారనే ప్రచారం చేస్తున్నారని మరోపక్క పార్లమెంటులో దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ 80 కోట్ల మందికి సబ్సిడీలో ఆహారపు ధాన్యాలు అందిస్తున్నామని చెబుతున్నారని వ్యంగంగా విమర్శించారు. వాస్తవంగా ప్రపంచ దేశాలలో ఆకలి దారిద్ర్యం చావులలో భారతదేశం 108వ స్థానంలో ఉందని గుర్తు చేశారు. దేశ సంపద మొత్తం కొద్దిమంది ఆర్థిక నేర కుబేరుల చేతుల్లో కేంద్రీకృతం అవుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.బాల కిషన్ మాజీ జిల్లా కార్యదర్శి బి.పరమేశ్వర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అల్వాల్ రెడ్డి, పి.సురేష్, గోవర్ధన్, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## 100 వందఏండ్ల చెట్టును నరికివేత



నవతెలంగాణ -నవాబ్ పేట..

మండల పరిధిలోని తీగలపల్లి గ్రామ హనుమాన్ దేవాలయం ఎదుట ఉన్న భారీ వేప చెట్టును నరకడం బాధేసింది అని ఆ గ్రామ యువకుడు నెత్తి కొప్పుల ఆశన్న భావోద్వేగానికి లోనయ్యారు.ఆలయం దర్శనానికి వచ్చే భక్తులకు చల్లని నిడను ఇస్తూ స్వచ్ఛమైన గాలిని ఇస్తూ ఆలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే ఆ ప్రాంతంలో చెట్టు లేదు అని ఏదో కోల్పోయాం అనే భావన నుంచి బయటకు రాలేక పోయానని అంటూ చెప్పుకొచ్చారు.ఆ భారీ చెట్టు నరికిన తర్వాత ఏమి చేయలేమని తెలుపుతూ ఇలాంటి భారీ చెట్లను కాపాడే భాద్యత ప్రతి ఒక్కరికీ ఉందని చెప్పారు.

## నీల రాముడు కి ఘన నివాళి

నవతెలంగాణ - వీపనగండ్ల



వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సోమవారం రాత్రి ఘనంగా నీల రాముడు నాలుగో వర్ధంతిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా చౌరస్తాలో స్థూపం దగ్గర మీలా రాముడు చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, ఎం కృష్ణయ్య సీనియర్ నాయకులు నాగిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీల రాముడు గ్రామంలో ప్రజా సమస్యల పోరాటాల్లో చురుకుగా పాల్గొనేవారన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసేవారని మరి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బాల గౌడ్ ,వి కృష్ణయ్య, నాయకులు వెంకటస్వామి, తిరుపతయ్య, రాముడు, తదితరులు పాల్గొన్నారు

## చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్ విడుదల

నవతెలంగాణ - వీపనగండ్ల



మండల కేంద్రంలో నవంబర్ 7న జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్లను మండల కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాల ఆవరణం లో మంగళవారం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు రఘు, ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, శ్రీనివాసులు, మధుసూదన్ రెడ్డి హేమలత ,అరుణ పరుశరాముడు జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు రవీందర్ ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# ఉన్నత లక్ష్యంతో సమగ్ర కుటుంబ సర్వే

- నిర్ణీత సమయంలో పకడ్బందీగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆదేశించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉన్నత లక్ష్యంతో చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సమర్ధవంతంగా నిర్ణీత సమయంలో పూర్తి చేయించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ, విధి విధానాల పై కలెక్టర్లకు సూచనలు ఇచ్చేందుకు మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనగా సహచర మంత్రులు రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆయా ప్రాంతాల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఫిబ్రవరి 4, 2024న రాష్ట్ర శాసనసభ తీర్మానం మేరకు రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బి.సి. మరియు ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు, వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడం కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ఇల్లు, ఏ ఒక్క కుటుంబం మిగిలిపోకుండ ప్రణాళిక ప్రకారం నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్లు బాధ్యతలు తీసుకోవాలని






సూచించారు.సమగ్ర సర్వే కార్యాచరణ పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివరిస్తూ ముందుగా జిల్లాలలో ఎన్యుమరేటర్ బ్లాక్ లు గుర్తించి వాటిలో కుటుంబాల జాబితాను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్యుమరేటర్ బ్లాక్ వారీగా ఎన్యుమరేటర్ లను నియమించుకుని వారికి సమగ్ర శిక్షణ ఇచ్చి నిర్ణీత ప్రోఫార్మలో సూచించిన సమాచారం పకడ్బందీగా పూరించే విధంగా చూడాలని కలెక్టర్లను సూచించారు. ప్రతి పది మంది ఎన్యుమరేటర్ లకు ఒక పర్యవేక్షకుడిని నియమించి ర్యాండం గా చెక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులను నియమించి ఉత్తర్వులు జారీ చేయాలని సూచించారు. నవంబర్ 6 నుండి 18వ తేదీ వరకు సర్వే చేసేందుకు గడువు ఉంటుందని, సర్వే చేసే ముందు ప్రతి కుటుంబం నుండి తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకం సిద్ధంగా ఉంచుకునే విధంగా టామ్ టామ్ ప్రచారం చేయించాలని సూచించారు.రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సర్వే పూర్తి అయ్యాక తప్పులు లేకుండా సమగ్ర సర్వే సమాచారాన్ని ఆన్లైన్ లో తప్పులు లేకుండా పకడ్బందీగా నమోదు చేయించేందుకు అవసరమైన చర్యలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లను సూచించారు.స్పందించిన జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాలో ఎన్యుమరేటర్ బ్లాకులు గుర్తించిడం జరిగిందని, సూపర్వైజర్ లు, మండల ప్రత్యేక అధికారులకు శిక్షణ సైతం పూర్తి చేయడం జరిగింద న్నారు. ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇచ్చి కుటుంబాల జాబితా సిద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిర్ణీత సమయంలో సమర్ధవంతంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, సి.పి ఓ భూపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే కు అనుమానాలు నివృత్తి చేసుకోవాలి

నవతెలంగాణ - వనపర్తి



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా గా పూర్తి చేయడానికి ప్రతి ఎన్యుమరేటర్ ను అణువంత అనుమానం లేకుండా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై మంగళవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓ లకు మాస్టర్ ట్రైనర్ లు సర్వే ఏ విధంగా చేయాలి, ఎన్యుమరెటర్ల బాధ్యతల పై అవగాహన కల్పించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ వివరిస్తూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసేందుకు మునిసిపాలిటీ , గ్రామీణ ప్రాంతాలను ఎన్యూమరేటర్ బ్లాక్ లుగా విభజించి అందులో 150 కుటుంబాలకు ఒక బ్లాక్ నెంబర్ కేటాయించి ఒక్కో ఎన్యూమరేటర్ కు ఒక్కో బ్లాక్ సర్వే కొరకు బాధ్యతలు అప్పగించడం జరుగుతుంది. 2011 లో గుర్తించిన బ్లాక్ లను ప్రామాణికంగా తీసుకొని ఎన్యుమరేటర్లు ప్రస్తుతం ఉన్న కుటుంబాల సంఖ్యను గుర్తించాల్సి ఉంటుందన్నారు. కుటుంబాల సంఖ్యను బట్టి ఎన్యుమరేటర్ బ్లాక్‌ల సంఖ్య పెరుగుతుందని వాటి ఆధారంగా ఎన్యుమరేటర్లను కేటాయించడం జరుగుతుంది. సూపర్వైజర్లు తన ఎన్యుమరెటర్ లకు పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని వారికి అణువంత అనుమానం లేకుండా శిక్షణ ఇవ్వాలని సూచించారు.75 కాలంలలో సేకరించాల్సి కుటుంబ వివరాలు కొన్ని కోడ్ సంఖ్యలో రాయాల్సి ఉంటుందన్నారు.ప్రతి అంశం యొక్క కోడ్ ను స్పష్టంగా అర్థం చేసుకొని నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, మాస్టర్ ట్రైనర్లు సీపీ ఓ భూపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

- రైతంగ ప్రజా నిరసనతో జంగు సైరన్ మోగింది
- సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు
- రైతుల హక్కుల కోసం రణం చేస్తున్న నిరంజన్ రెడ్డికి సంఘీభావం

తెలిపిన రైతు, కార్మిక, కర్షక విద్యార్థి మహిళా లోకం

నవతెలంగాణ - వనపర్తి



రైతులను, కార్మికులను కర్షకులను, మహిళలను, విద్యార్థులకు వాగ్దానాలు చేసి ఎగ్గొట్టిన రెవంతు రెడ్డి ఏనుముల రేవంత్ కాదని ఎగవేతల రేవంత్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. రైతాంగ ప్రజా నిరసన సదస్సును వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట లో మాజీ మంత్రి నిరం జన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహి ంచారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు.ఇచ్చిన హామీలకు కట్టుబడకుండా దేవుండ్ల మీద ఓట్లు అడిగినోల్లకు తిట్లు అంటూ కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు.పది నెలల కాలములో ఇంత ప్రజాఆగ్రహాన్నికి గురైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. అన్నదాతను హరిగోస పెడుతున్న రైతులను చెప్పుతో కోడతామన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చెంప చెళుమనిపించాలని హరీష్ రావు రైతాంగానికి పిలుపునిచ్చారు. రైతాంగ ప్రజా నిరసన సదస్సుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రణభేరి మోగించిన రైతులు జంగు సైరన్ను మోగించారని తెలిపారు. నిరంజన్ రెడ్డి హయాములో వ్యవసాయం పండుగలాగ సాగిందన్నారు. 1లక్ష పదివేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత నిరంజన్ రెడ్డి గారిది అని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు రుణమాఫీ కాక, రైతు భరోసా రాక, మద్దతు ధర లేక రైతు భీమా రాక నానవస్థలు పడుతున్న రైతులు రాష్ట్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై దున్ని ఎత్తిపోస్తున్నారని తెలిపారు.

## రేవంత్ కుట్రలో పావులుగా మారుతున్న పోలీసులు

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ - వనపర్తి

రేవంత్ రెడ్డి కుట్రలో పావులుగా రాష్ట్ర పోలీసులను మారుతున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఇంట్లో జరుగుతున్న ఫంక్షన్ మీద పోలీసులను ప్రయోగించడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ బావమరిది ఇంట్లో జరుగుతున్న కుటుంబ ఫంక్షన్ మీద పోలీసులను ప్రయోగించడం గర్హనీయమన్నారు. కుటుంబంలో జరుగుతున్న శుభకార్యం మీద పోలీసులు దాడి చేస్తే రేవ్ పార్టీగా చిత్రీకరించడం దుర్మార్గమన్నారు.మీడియా ఆత్మ పరిశీలన చేసుకోవాలని, పాలకులకు కొమ్ముకాస్తారో ? ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తారో సమీక్షించుకోవాలని పేర్కొన్నారు.మీడియా పెడధోరణి వీడకుంటే భవిష్యత్తులో ప్రజల ముందు దోషులుగా నిలబడతారని తెలిపారు.కేసీఆర్ పాలనలో దేశానికి మకుటాయమానంగా తీర్చిదిద్దిన పోలీసు వ్యవస్థను పది నెలల పాలనతో కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందన్నారు. ప్రభుత్వ పనిభారం భరించలేక పోలీసులు నిరసనకు దిగడం దేశంలోనే తొలిసారి అని పేర్కొన్నారు. ఏక్ పోలీస్ విధానం అని హామీ ఇచ్చిన రేవంత్ దానిని తుంగలో తొక్కి ప్రశ్నించిన పోలీసులను సస్పెన్షన్, డిస్మిస్ చేయడం దారుణమన్నారు. రైతులు, రైతు కూలీలు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల వారిని మోసగించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. 5 డీఏలకు ఒక డీఏ ఇచ్చి దీపావళి కానుక అని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ రాజ్యం అంటూ హైదరాబాద్ లో నిరసనలను నివారించేందుకు కర్ఫ్యూ ప్రకటించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. పేదల కన్నీళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టుకపోవడం ఖాయమని పేర్కొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్‌గా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - వనపర్తి



వనపర్తి జిల్లా నూతన అదనపు కలెక్టర్ రెవెన్యూ గా జి. వెంకటేశ్వర్లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## రైతు సదస్సుకు భారీగా తరలిన గులాబీ శ్రేణులు



నవతెలంగాణ - పెబ్బేరు

జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన రైతు సదస్సుకు పెబ్బేరు మండల పట్టణం నుండి గులాబీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. వనపర్తి లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతు సదస్సు కు మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొనే సభకు మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ కుమార్ రెడ్డితోపాటు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్, కౌన్సిలర్లతోపాటు, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

**వీపనగండ్ల :** వనపర్తి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతన్న రణం కార్యక్రమానికి మాజీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు హాజరవుతున్న సందర్భంగా మండల పరిధిలోని పుల్గర్ చర్ల , పలు గ్రామాల నుంచి రైతులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు భారీ ఎత్తున వాహనాలలో తరలి వెళ్లారు.

## ఎల్ ఓ సి అందజేత

నవతెలంగాణ- ఆత్మకూర్

పట్టణంలోని నాలుగవ వార్డుకు చెందిన,కుర్ర భారతి అనా రోగ్యానికి గురైంది. ఈమెకు ఆర్థిక సహాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేశారు. నాలుగు లక్షల రూపాయల చెక్కు ను బాదిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచన మేరకు మం డల నాయకులు మంగళవారం అందజేశారుజ.ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్, మాజీ అధ్యక్షులు రహమతుల్లా,పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, నియోజకవర్గ నాయకులు తులసి రాజు, గడ్డమీది అశోక్ ,సురేష్, ఖాజాన్న, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేపట్టాలి

- తెలంగాణ మెప్మా ఆర్ పి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ - వనపర్తి




పెండింగ్ లో ఉన్న తమ సమస్యల పరిష్కారం కోసం నవంబర్ ఒకటవ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నాను చేపట్టాలని తెలంగాణ మెప్మా ఆర్పి యూనియన్ జిల్లా నాయకులకు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో తెలంగాణ మెప్మా ఆర్పి యూనియన్ జిల్లా కమిటీ సమావేశం సరస్వతి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి, యూని యన్ జిల్లా గౌరవ అధ్య క్షులు పుట్టాంజనేయులు పాల్గొని ప్రసంగించారు.ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని, జీవో నెంబరు 60 ప్రకారం వేసనాలు పెంచాలని, ఆర్పీలకు గుర్తింపు కార్డులు, పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సాధారణ భీమా 10 లక్షలు ఇవ్వాలని ,రాష్ట్రవ్యాప్తంగా ఒకే డ్రెస్ కుడు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయాలని యూనియన్ జిల్లా కమిటీ నిర్ణయం చేసిందని తెలిపారు. కావున వనపర్తి ,పెబ్బేర్, కొత్తకోట, అమరచింత, ఆత్మకూరు మున్సిపాలి టీలలో పనిచేస్తున్న ఆర్పి లందరూ నవంబరు ఒకటిన ఉద యం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం. రాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, తెలంగాణ మెప్మా ఆర్పి యూనియన్ జిల్లా కార్యదర్శి లావణ్య,జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్, కురుమూర్తి, జిల్లా సహాయ కార్యదర్శులు మంజుల, జలజ,కోశాధికారి కాజా పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ - వీపనగండ్ల



వీపనగండ్ల మండల కేంద్రంలో నవంబర్ 10, 11 తేదీల్లో సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని గోవర్ధ నగిరి సీపీఐ(ఎం) నాయకులు గోవర్ధ నగిరి అన్నారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఇంటింటి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యవసర ధరలను పెంచుతూ,ధరలను నియం త్రణ చేయడంలో విఫ లం అయింది అన్నారు.. కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తూ పేద ప్రజలపై బారాలు మోపుతుం దన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి చూపించడ ంలో వైఫల్యం చెందిందన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో ఒక్క మహిళలకు బస్సు ఉచిత ప్రయాణం తప్ప, రైతు రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో చేయలేదన్నారు.మహా సభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మహాసభలు విజయ వంతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్త లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి మండల నాయకులు ఎండి మహబూబ్ భాష, సీనియర్ నాయకులు ఎం వెంకటస్వామి, పెద్ద కాజా, గ్రామ కన్వీనర్ రవి ప్రసాద్ నాయకులు ఖాజా హుస్సేన్, మౌలాలి, శ్రీని వాసులు, బిచ్చన్న, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## చట్టాలను అతిక్రమిస్తే కఠిన శిక్షలు

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రజని

నవతెలంగాణ - వనపర్తి




పౌరులు చట్టాలను అతిక్రమిస్తే కఠిన శిక్షలు తప్పవని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. మంగళవారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు పిల్లలు విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మైనర్ పిల్లలు వాహనాలను నడపడం చట్టరీత్యా నేరం, వాహనాదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. త్రిబుల్ రైడింగ్ పాల్పడితే శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు. మైనర్ పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడితే పోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయన్నారు. బాల కార్మికుల చేత పనులు చేయించడం చట్ట వ్యతిరేకమన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక టెక్నాలజీతో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. లోక్ అదా లత్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అమలు అవుతున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. లోకదాలత్ సేవలకు టోల్ ఫ్రీ నెంబర్. 15100 సంప్రదించాలన్నారు. లోక్ అదాలత్ లో ఇరువర్గాల కక్షదారులకు రాజీ మార్గం ద్వారా సెటిల్మెంట్ చేయడం జరిగింది. అప్పీల్ చేసుకునే అవకాశం లేదన్నారు.న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు డేగల కృష్ణయ్య మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కారం కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకుంటే ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. సఖి కేంద్రం నిర్వాహకురాలు ఎం కవిత మాట్లాడుతూ సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు పలు సేవలు అందించబడుతున్నాయని బాల్య వివాహాలకు పాల్పడరాదన్నారు కళాశాల ప్రధానాచార్యులు రాజశేఖర్, అధ్యాపకులు,విద్యార్థులు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు జూనియర్ లెక్చరర్ ఎంపిక

నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల గ్రామానికి చెందిన లక్ష్మయ్య మంగమ్మల కుమారుడు రాముడు కెమిస్ట్రీ, శ్రీనివాసులు అనురాధ కుమారుడు భరత్ హిస్టరీ, సలేశ్వరం సతీమణి హిమబిందు కామర్స్ జూనియర్ లెక్చలర్లు గా ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.







## పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొంటుంది

- కురుమూర్తి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి
- మార్కెట్ కమిటి చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్



నవతెలంగాణ - మదనాపురం

రైతులు పండించిన ప్రతి గింజను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొంటుందని మార్కెట్ కమిటి చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ అన్నారు.మదనాపురం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.పేదల తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన కురుమూర్తి బ్రహ్మోత్సవాలను గురువారం విజయవంతం చేసేందుకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు గోపిస్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి,మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జగదీష్,ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, నాయకులు ఖాజామైనద్దిన్,అంజద్,ఆవుల రాఘవేంద్ర,సత్యశీలరెడ్డి, మహదేవన్ గౌడ్,సాయి బాబా,మార్కెట్ డైరెక్టర్లు, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## వికలాంగుల మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణ లో మంగళవారం మండల వికలా ంగుల కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశా నికి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు భీమా ప్రభాకర్ శెట్టి హాజరైనారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అనంతరం మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా లక్ష్మీనారాయణ,కో కన్వీనర్ గా ఎండి హుస్సేన్ ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్ర మంలో టి శ్రీనివాస నాయుడు, బండి సురేష్ ,శివ, బిసన్న ,రమేష్ ,గోవిందు, పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు

నవ తెలంగాణ - వీపనగండ్ల



వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో మంగళవారం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు టీకాలను వేశారు.ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ పశువ్యాధి నిర్ధారణ కేంద్రం నుంచి డాక్టర్ కరుణశ్రీ హాజరై పశువులకు రక్త నమూనాలను సేకరించారు. ప్రతి మూడు నెలలకు ఓసారి పశువులకు గాలి రైతులు తప్పనిసరిగా వేయించాలని సూచించారు.పశువులకు సంభవించే వ్యాధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ గణేష్ కుమార్, పశు వైద్య సిబ్బంది శ్రీధర్, సత్యం, ఆశన్న పాల్గొన్నారు

## ఉమ్మడి జిల్లాకు ఎంపికైన విద్యార్థి

నవతెలంగాణ - ఆత్మకూరు



వనపర్తి పట్టణంలో బాలుర పాఠశాల ప్రాంగణంలో అండర్ 14 బాలబాలికల పోటీలలో ఆత్మకూరు పట్టణానికి చెందిన కావ్య ఎంపిక అయ్యారు. ఈమే ఆత్మకూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల యందు ఎనిమిదవ తరగతి చదువుతున్నదని తెలిపారు.. కావ్య ఉమ్మడి జిల్లాకు ఎంపిక కావడంపట్ల మండల విద్యాధికారి బాలరాజు, ఫిజికల్ డైరెక్టర్ సంతోష, కోచ్ ఖాదర్ అభినందనలు తెలిపారు.

## ధాన్యం కొనుగోల కేంద్రాలను ప్రారంభించండి

• రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోలుపై ఆయన మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వచ్చే ధాన్యం దిగుబడి, అందుకు తగ్గట్టుగా గోదాంలను సిద్ధం చేసుకోవాలన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ధాన్యం సేకరణ కేంద్రాలు నిర్వహించాలని సూచించారు. నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, వరిధాన్యం సేకరణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు, కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులకు కల్పనకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వివరించారు.అనంతరం పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ వరిధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, జిల్లా పౌర సరఫరాల అధికారి కే.శ్రీనివాస్, డీఎం సివిల్ సప్లై రాజేందర్ పాల్గొన్నారు.

## పనిచేయని సిబ్బందిపై విచారణ చేపట్టాలి

• కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న

నవతెలంగాణ-కందనూలు



జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్ఓ ఆఫీస్‌లో కేవీపీఎస్ ప్రతినిధి బృందం పని చేయని సిబ్బందిపై సమగ్ర విచారణ చేపట్టాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. తాడూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది సీహెచ్ఓ, పీహెచ్ఎన్, కంప్యూటర్ ఉద్యోగస్తులు పనిచేయకుండా ఆస్పత్రికి రాకుండా హైదరాబాద్‌లో నివాసం, నల్గొండలో నివాసముంటూ కంప్యూటర్ ఆపరేటర్ డ్యూటీ చేయకుండా హాజరేసుకొని జీతాలు తీసుకుంటున్న సిబ్బందిపైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజలకు సేవ చేయాల్సిన ఉద్యోగస్తులు సేవ చేయకుండా విధులకు హాజరు కాకుండా తమ సొంత పనులు చేసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగంలో పని చేయకుండా హాజరు వేసుకొని జీతాలు తీసుకుంటున్న సిబ్బందిపై చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా డీఎంహెచ్ఓ తాడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో నార్మల్ డెలివరీ కూడా కావడంలేదని, మందులు లేవని, ఆస్పత్రిలో లైట్లు, ఫ్యాన్లు సరిగా లేవని పై స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం వల్ల కిందిస్థాయి సిబ్బంది వచ్చినట్టు రానట్టు సిబ్బంది ప్రజలకు సేవ చేయకుండా విధులకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని టైం పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండలంలోని ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు మంచాల కృష్ణ, మహేష్, ఉమెన్ రైస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుత్ర బాలు, చంద్రయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బెక్కేం చెన్నమ్మ మృతి తీరని లోటు

నవతెలంగాణ-పెంట్లవెల్లి

దళిత కుటుంబానికి చెందిన బెక్కేం చెన్నమ్మ మృతి చాలా బాధాకరమని మాలల యువజన సంఘం నాయకులు బాధను వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేసి, ఎల్లవేళలా మాలల యువజన సంఘం ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆవుట ఎర్ర శ్రీను, మూలె కుమార్, మూలే భరత్ కుమార్, వేటూరి కృష్ణ, మూలే వెంకటేష్, రామకృష్ణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైక్‌లు ఢీ.. ఇద్దరు గాయాలు

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని కొత్ర గ్రామ రోడ్డు రఘుపతి రావు వ్యవసాయ బావి మూల మలుపు వద్ద రెండు బైకులు ఢీకొని బూత్కూరు రవి, కొండలపల్లి పెద్దులు లకు తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు వివరాల ప్రకారం.. కోత్ర గ్రామం నుండి బూత్కూరు రవి తన షైన్ వాహనంపై కల్వకుర్తి వస్తుండగా కల్వకుర్తి పట్టణానికి చెందిన కొండపల్లి పెద్దులు తన పల్సర్ వాహనంపై కోత్ర గ్రామానికి తన కూతురు ఇంటి వద్దకు వస్తున్నాడు. రఘుపతిరావు వ్యవసాయం భావి మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో వీరు ఇరువురు తీవ్ర గాయాలు కాగా స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాస్పత్రి తరలించారు. తీవ్రంగా గాయపడిన రవిని మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా పెద్దులుకు కల్వకుర్తి ఆస్పత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో జ్యోతి కుమార్తె పావని ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న జూపల్లి యువసేన నాయకుడు, సాతాపూర్ కాంగ్రెస్ యువ నాయకుడు శివ రాజేశ్వర రావు అతని అనుచరుడు అర్జున్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఒక క్వింటాల్ బియ్యాన్ని కూడా అందజేశారు. వారికి కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మేందర్, సురేష్ దానయ్య ఎల్లయ్య, హనుమంతు, కృష్ణ, వినోద్ ఉన్నారు.

## మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలకు ద్రోహం

• ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ

కందనూలు : మాలల ఒత్తిడికి తలొగ్గి సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ పట్టణ కేంద్రంలో గూట విజయ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో వారు పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకొచ్చిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయలన్నారు. సుప్రీం కోర్టు తీర్పునను సరించి ఎస్సీ వర్గీక రణ అమలు చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని, అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. తక్షణమే ఉద్యోగాల భర్తీ నిలిపివే యాలన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నవంబర్ 7న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని చంద్ర గార్డెన్‌లో నిర్వహించే మాదిగల ధర్మయుద్ధ సదస్సుకు ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని, మాదిగలు, ఉప కులాలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టైగర్ జంగయ్య మాదిగ ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి, సంధ్య కార్తీక్ మాదిగ మాదిగ విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు, కావలి కృష్ణయ్య మాదిగ మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు, గడ్డం విజయ్ మాదిగ వీఎంపీ పార్టీ నాగర్‌కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి, ఇనుముల వెంకట్ స్వామి మాదిగ మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ నాయకులు, రాములు మాదిగ మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, తుడుం కిరణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండలం ఉపాధ్యక్షులు కొమ్ము డియర్ కృష్ణ మాదిగ, యాకూబ్ మాదిగ, నరేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఏఐటీయూసీ ఆవిర్భవ దినోత్సవం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

జిల్లా వ్యాప్తంగా ఏఐటీయూసీ 105వ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న మద్యం డిపో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మద్యం డిపో కార్మికులు, జీవన్, కృష్ణ, బాలయ్య, ఉదయ్, వెంకటేష్, ప్రవీణ్, నాగరాజు, యాదయ్య కార్మికులున్నారు.

బిజినేపల్లి : మండలంలోని వసంతపూర్ గ్రామంలో, ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని అక్టోబర్, 31న ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు, పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జక్క మల్లయ్య, ఆంజనేయులు, ప్రకాష్, రాములు, రాజు, వెంకటయ్య, బలరాం, ఉషన్న, నాగమ్మ, వెంకటమ్మ, అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలి

• టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర సభ్యులు పరిపూర్ణం



నవతెలంగాణ - ఊరుకొండ

ఎలాంటి జీతభత్యాలు లేకుండా ప్రభుత్వానికి.. ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర సభ్యులు ఎరుకలి పరిపూర్ణం అన్నారు. మంగళవారం మండలంలోని ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారు తప్ప.. ఎలాంటి వేతనం లేకుండా ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న జర్నలిస్టుల బతుకులు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వస్తే జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆశలు పెంచుకున్న వారికి నిరాశే మిగిలిందని.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన జర్నలిస్ట్ సోదరులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్టులు గువ్వ వరప్రసాద్, నిరంజన్, జంగయ్య, ఆలయ సిబ్బంది, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

• తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే విజయవంతంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి, మల్లు భట్టి విక్రమార్క మధిర నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, రాష్ట్రస్థాయి అధికారులకు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణపై పలు సూచనలు సలహాలను చేశారు. మంగళవారం ఆయన వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర మంత్రులు, హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నత స్థాయి అధికారులతో కలిసి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, కుల, ఉద్యోగ వివరాల స్థితిగతుల సేకరణకు, జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, కుల, ఉద్యోగ వివరాల స్థితిగతుల సేకరణకు నిర్వహిస్తున్న సర్వే దేశ చరిత్రలో నిలిచే విధంగా, దేశంలోనే ప్రప్రథమంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఈ సర్వే దేశానికే ఆదర్శం కాబోతుందన్నారు. రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా సేకరిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రజల నుంచి సేకరించిన ప్రతి సమాచారాన్ని పకడ్బందీగా డేటా ఎంట్రీ చేయించేందుకు అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ అధికారులను నియమిందాలని సూచించారు. ఆదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి జరగాలనే లక్ష్యంతోనే పేద ప్రజల వివరాలను సేకరిస్తున్నారని, వివరాల సేకరణ, నమోదు ప్రక్రియలు అధికారులు అత్యంత జాగ్రత్తగా పొందుపరచాలని కలెక్టర్లకు అధికారులకు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ విద్యా ఉద్యోగ వివరాల స్థితిగతులను కుటుంబ యజమాని అందించిన వివరాల నమోదు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సజావుగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు మండల స్థాయి సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, జిల్లా నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్‌కు ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిగా జిల్లాస్థాయి అధికారిని నియమించామని తెలిపారు.



### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శిక్షణపై సమీక్ష సమావేశం

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులను ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నమోదులు చేసేందుకు గణన అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, సంబంధిత జిల్లా అధికారులు, ప్రధాన శిక్షకుడు డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అధికారులకు సూచించారు. సర్వే సేకరణకు మండల, గ్రామ స్థాయిలో ప్రణాళికలు రూపొందించి, ప్రతిఇంటి సమగ్ర వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని ప్రభుత్వానికి సరైన వివరాలను రోజు వారీగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు, మండలానికి, గ్రామానికి కేటాయించిన కోడ్‌లను జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. కుటుంబ వివరాలు కొన్ని కోడ్ సంఖ్యలో రాయాల్సి ఉంటుందని, ప్రతి అంశం యొక్క కోడ్‌ను స్పష్టంగా అర్థం చేసుకొని నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లా అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బందితో సమన్వయం చేస్తూ సర్వే ప్రక్రియలో తలెత్తే సమస్యలను పరిష్కరించాలన్నారు. తదుపరి పర్యవేక్షకులు మండల స్థాయిలో సర్వేలో పాల్గొననున్న ఎన్యూమరేటర్లకు శిక్షణ నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. బుధవారం ప్రతి మండల కేంద్రంలో శిక్షణ ఏర్పాటు చేసి ఎన్యూమరేటర్లకు పూర్తి అవగాహన కలిగించాలని, నవంబర్ 1, 2 తేదీలలో ఇంటింటికి స్టిక్కర్ అతికించే కార్యక్రమం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ యజమాని పేరును కుటుంబ సభ్యులు వెల్లడించిన వారి పేరును మాత్రమే ఇంటి యజమానిగా నమోదు చేయాలన్నారు. కుటుంబ సభ్యులు వెల్లడించిన వివరాలను మాత్రమే నమోదు చేయాలన్నారు. ప్రతిరోజు సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధం చేయాలని తెలిపారు.

# ముసాయిదా ఓటరు జాబితా వెల్లడి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

స్పెషల్ సమ్మరీ రివిజన్-2025లో భాగంగా ముసాయిదా ఓటర్ జాబితాను విడుదల చేశామని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్-2025లో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్వహించిన మీదట ముసాయిదా ఓటరు జాబితాను వెలువరించామని తెలిపారు. మంగళవారం నుంచి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ జాబితా ముసాయిదా అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 7,27,023 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అందులో 3,63,276 మంది పురుష ఓటర్లు, 3,63,733 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 14 మంది ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 2,37,390 మంది ఓటర్లు ఉండగా అందులో 1,18,037 మంది పురుష ఓటర్లు, 1,19,348 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 5 మంది ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలో 2,49,035 మంది ఓటర్లు ఉండగా అందులో 1,23,772 మంది పురుష ఓటర్లు, 1,25,259 మంది మహిళా ఓటర్లు, ఇతరులు నలుగురు ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో 2,40,598 మంది ఓటర్లు ఉండగా అందులో 1,21,467 మంది పురుష ఓటర్లు, 1,19,126 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 5 మంది ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. నవంబర్ 9వ, 10వ తేదీల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే యువతకు ఉపాధి : ఎమ్మెల్యే




నవతెలంగాణ-కందనూలు

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే యువతకు ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున దక్కుతాయని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు మంగళవారం తేజ కన్వెన్షన్‌లో నిర్వహించిన సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుకు బ్యాంకర్లతో పాటు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు నియోజకవర్గంలోని యువత వీటిని సద్వినియోగం చేసుకొని స్వయంకృషితో ఎదగాలని కోరారు. యువత చెడు మార్గంలో పయనించకుండా వ్యాపారాలపై దృష్టి సారించాలని కోరారు. నియోజకవర్గంలో విద్యా, వైద్యం, ఉపాధి రంగాలపై దృష్టి సారిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు

• మేధావులు అందరికీ ఆదర్శంగా నిలవాలి : ఎమ్మెల్యే

పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు. మంగళవారం దళిత సంఘాల నేత ఉపాధ్యాయుడు వంకేశ్వరం నిరంజన్ పదవీ విరమణ సభకు అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలు ప్రభుత్వ విధివిధానాలతో ప్రజలకు విద్యార్థులకు ఆప్తుడిగా మారి సేవలు అందించిన నిరంజన్ రాబోయే రోజులలో రాజకీయాలలో కూడా రాణించాలన్నారు. అనేక సంవత్సరాలుగా సాధారణ వ్యక్తుల కనిపిస్తున్నప్పటికీ ఎన్నో ప్రజా ఉద్యమాలలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కూడా చురుకైన పాత్ర పోషించిన ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు విద్యావేత్తలు పలు రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సర్వేల పేరుతో కాలయాపన చేయడం తగదు



• తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు

నవతెలంగాణ-కందనూలు

సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం సర్వేల పేరుతో కాలయాపన చేయడం తగదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు విమర్శించారు. సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ సమావేశంలో మంగళవారం పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర గతంలో చేసిన సర్వేల సమాచారం సంపూర్ణంగా ఉన్నపటికీ మళ్ళీ సర్వే పేరిట కాలయాపన చేయడం సమంజసం కాదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు తదితర సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా అడుగులు ముందుకు వేయాలని కోరారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలపై గత ప్రభుత్వం పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి.నరసింహ, అధ్యక్షుడు సి.ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు బి.బాలస్వామి, జిల్లా నాయకులు నాగరాజు, బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## కల్లు తాగి యువకుడు మృతి



• ప్రాణం ఖరీదు మూడు లక్షలు..!?
• కేసులు కాకుండా ముడుపులు

నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని కొండనాగుల ఏజెన్సీ గ్రామంలో అనుమతి లేని కల్లు విక్రయదారుల వద్ద గ్రామానికి చెందిన అనిల్(23) అనే యువకుడు కల్లు తాగి తూలి కింద పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో యథేచ్ఛగా అనుమతిలేని మందు కలిపిన కల్లు అమ్ముతూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారని తెలిపారు. ఈ మధ్యన కల్లు ధరలను విపరీతంగా పెంచి కల్లులో కలిపే మందును చక్రిను వంటి మత్తు పదార్థాలను కలిపి ఇస్తుండడంతో ఈ మధ్యన కొందరు చనిపోయారు కానీ, బయటపడడం లేదని వారు లొల్లి చేయకుండా సమస్యను దాచి పెట్టారని మరికొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మృతుడు సోమవారం రాత్రి 8గంటల సమయంలో కల్లు తాగి ఇంటికి వెళ్తున్న సమయంలో బోర్లా పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళన చేయడంతో మూడు లక్షలు రూపాయలు మృతునికి నష్టపరిహారంగా ఇస్తామని ఒప్పుకున్నట్లు తెలిపారు. ఇలా ఎంత మందికి ప్రాణాల ఖరీదు కట్టిస్తారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేసులు కాకుండా విక్రయదరులు సంబంధిత అధికారులకు ముడుపులు అప్పజెప్పి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. గ్రామంలో కల్తీకల్లు, అనుమతి లేని లైసెన్స్ లేని కల్లును విక్రయించరాదని ఎన్నో సందర్భాలలో కోరినప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా గ్రామంలో అనుమతి లేని కల్లు విక్రయాలను బందు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. మృతుని పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వాసుపత్రిలో పరీక్షల నిర్వహించి బంధువులకు అప్పజెప్పినట్లు తెలిపారు.

## ఓపెన్ స్కూల్ సొసైటీని సద్వినియోగం చేసుకోవాలి : డీఈఓ



నవతెలంగాణ-కందనూలు

పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను నేరుగా రాసేందుకు ప్రభుత్వం కల్పించిన తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అవకాశాన్ని అర్హత కలిగిన బడి బయట ఉండే బాలబాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని తద్వారా డ్రాప్ ఔట్ల సంఖ్యను తగ్గించవచ్చని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు కోరారు.

2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఓపెన్ ఎస్ఎస్సి, ఇంటర్ ప్రవేశ ప్రచార పోస్టర్‌ను మంగళవారం పట్టణంలోని కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ శివయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా కో-ఆర్డినేటర్ శివప్రసాద్ సమక్షంలో జిల్లాలోని అన్ని ఏఐ సెంటర్ల కో-ఆర్డినేటర్లతో కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు.

## శ్రీనివాసులు చావుకు కారకులైన వారిపై చర్య తీసుకోవాలి

• సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు శ్రీనివాసులు సోమవారం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. విషయం తెలిసినా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.దశరథం ఆధ్వర్యంలో మండల గ్రామ పంచాయతీ కార్మికులు మృతుడు శ్రీనివాసులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామపంచాయతీ సెక్రటరీతో మాట్లాడి దహన సంస్కరణలకు రూ.10వేలు ఇప్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుడు శ్రీనివాసులు విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్ నిర్లక్ష్య కారణంగా మృతి చెందాడని, విధులు నిర్వహించిన ఆపరేటర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మృతుని కుటుంబానికి రూ.30లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి గ్రామపంచాయతీలో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి, వారి పిల్లల చదువులకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలన్నారు. లేకుంటే గ్రామపంచాయతీ కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఇంద్రకంటి బాల స్వామి, సీఐటీయూ నాయకులు ఈశ్వరయ్య, కార్మికులు సిద్ది రాములు, పరశురాములు, సాయిరాం తదితరులున్నారు.

## 'నేడు పశువులకు గాలికుంటు నివారణ టీకా'

నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రంలో బుధవారం ఆవులకు, ఎద్దులకు, బర్రెలకు గాలికుంటు నివారణ టీకాలు వేయనున్నట్లు మండల పశు వైద్య అధికారి డాక్టర్ డి.మధు మంగళవారం తెలిపారు. పశువుల యజమానులు, రైతులు, పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యాశాఖ కమిషన్ మెంబర్‌ను కలిసిన నారాయణ

నవతెలంగాణ-వెల్దండ

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ నూతన సభ్యునిగా ఎన్నికైన చారకొండ వెంకటేష్‌ను మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుద్దటి నారాయణ మంగళవారం కలిశారు. నూతన విద్యా విధానంలో మార్పులు తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ జర్నల్ సెక్రటరీ పెరమళ్ళ కృష్ణ, మాజీ సర్పంచ్ పోతుగంటి శంకర్, అన్నాసుపల్లి తదితరులు ఉన్నారు.

## ఆశా కార్యకర్తలకు రికార్డుల పంపిణీ

నవతెలంగాణ-బిజినేపల్లి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో ప్రతిరోజు నిర్వహిస్తున్న వివిధ ఆరోగ్య సేవలు వివరాలు నమోదు చేసుకొనుటకు ఆశ కార్యకర్త దినచర్య రికార్డులను మంగళవారం లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి.ఆలోచనా ఆశా కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశా నోడల్ పర్సన్ ఎస్.బాలమని, పర్యవేక్షకులు శశికళ, వైద్యులు డాక్టర్ తేజస్విని, డాక్టర్ మేఘనా రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు యాదగిరి, సలీం, నగేష్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, బొజ్జమ్మా, హెలెన్, జకీయా, జ్యోతి మంగనూరు, గంగారం లట్టుపల్లి, ఎర్రకుంటతండా ఆరోగ్య ఉప కేంద్రాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైన్స్ ఫిక్షన్ రచయిత ప్రతాప్‌కు.. ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు

నవతెలంగాణ-బిజినేపల్లి

పాపులర్ సైన్స్ ఫిక్షన్, సైన్స్ రచయిత డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యాకు ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డును సైన్స్ ఫిక్షన్ రచనల్లో ప్రతిభ కనబర్చినందుకు అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రతియేటా చేపట్టే డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డుల ప్రధానోత్సవంలో మండలంలోని పాలెం గ్రామానికి చెందిన సైన్స్ రచయిత, డిగ్రీ కళాశాల సీపీడీసీ మెంబర్ డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యాకు నిర్వాహకులు డాక్టర్ దోమన చిన్నారావు, డాక్టర్ అలపాటిలు అందజేశారు. అవార్డు అందుకున్న డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యాను మల్టీ జోనల్ ఉన్నత విద్యా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డీఎస్ఆర్ రాజేందర్ సింగ్, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు సునీత, ఎస్వీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, గ్రామస్తులు అభినందించారు.

## సస్పెండ్ చేసిన ఏఈఓలను విధుల్లోకి తీసుకోవాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా వ్యవసాయ శాఖలో 160 మంది వ్యవసాయ విస్తరణ అధికారులను సస్పెండ్ చేసిన వారిని తిరిగి వీధిలోకి తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో మంగళవారం సస్పెండ్ చేసిన ఏఈఓలను తిరిగి వీధిలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ విస్తరణ అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్లా నవాజ్, శివకుమార్, శివసాగర్, నాజ్నీన్, సాయిత, హేమా పాల్గొన్నారు.

## తెలకపల్లి యువకునికి అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఉద్యోగం

నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రానికి చెందిన శ్రీకాంత్‌కి భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సంస్థలో అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగం సాధించడంపై మండల ప్రజలు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగం సాధించిన శ్రీకాంత్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నియామక పత్రం అందజేసినట్లు శ్రీకాంత్ తండ్రి రామకృష్ణ మంగళవారం తెలిపారు. పలువురు శ్రీకాంత్‌ను అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
బుధవారం | అక్టోబర్ 30, 2024 | www.navatelangana.com

## పోక్సో కేసులో నేరస్తునికి..
## తొమ్మిదేళ్ల కఠిన కారాగార జైలు శిక్ష



నవతెలంగాణ - నారాయణపేట

పోక్సో కేసులో నేరస్తునికి తొమ్మిదేళ్ల కఠిన కారాగార జైలు శిక్ష తో పాటు రూ. 20 వేల జరిమానా విధించడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలానికి చెందిన బలమొల్ల బాలరాజ్ తండ్రి నరసింహులు(20 )సంవత్సరాలు 25.8.2020న నేను మా కొడుకు పొలం పనులకు వెళ్లగా నా భార్య కూలి పనికి పోగా తమ కూతురు (16)సంవత్సరాలు ఇంటి దగ్గర ఉన్న సమయంలో మధ్యాహ్నం 3.30 సమయంలో మేము ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో తమ కూతురు లేదు. అటు ఇటు వెతకాకగా ఊరు చివర నుంచి తొందర తొందరగా వచ్చి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగింది.. నేను నా కొడుకు బైక్‌పై నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు ట్రీట్మెంట్ చేయగా తమ కూతురు స్పృహలోకి వచ్చి బాలమొల్ల బాలరాజు నన్ను ప్రేమిస్తున్నానని చెప్పి ఊరు చివర చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి బలవంతం చేశాడని అది భరించలేక నేను పురుగుల మందు తాగి చావాలనుకున్నని తెలిపినది అని డాక్టర్ సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ హాస్పిటల్ కి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయిందని తెలిపారు. ఇతను సంవత్సరం క్రితం నుంచి మా అమ్మాయిని ప్రేమిస్తున్నానని వెంటపడి వేధిస్తుండగా మేము మందలించి మరికల్లో మా సడ్డకుని ఇంట్లో పెట్టి చదివిస్తుండగా లాక్‌డౌన్ లో మా ఇంటికి వచ్చిందని పేర్కొన్నారు. 26.08.2020న ఉట్కూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ ఎంఏ రషీద్ కేసు నమోదు చేయగా అప్పటి సీఐ శంకర్ ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తునిపై కోర్టులో చాటుషీట్ వేయగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు విజయ శ్రీధర్, ఆకుల బాలప్ప, ప్రస్తుత మక్తల్ సీఐ జి. చంద్రశేఖర్, ఉట్కూర్ ఎస్ఐ కృష్ణంరాజు ఆదేశాల మేరకు.. కోర్టులో సాక్షులను కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏ ఎస్ ఐ కృష్ణయ్య గౌడ్, సీడీఓ లు కబీర్, అబ్దుల్లా అరవింద్‌లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వాదనలు వినిపించారు. మంగళవారం 29.10.2024న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎండీ రఫీ నిందితునికి 9 సం/ల 04 నెలల కఠిన కారాగార జైలు శిక్ష తో పాటు రూ. 20 వేల జరిమానా విధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కేసులో నేరస్తునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఎస్పీ యోగేష్ గౌతమ్ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలి పారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూజిల్లా పరిధిలో ఎవరైనా మహిళలను, అమ్మాం ఐలను వేధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలి

- ఎంటీఓ ఆర్ఎస్ఐ శివశంకర్



నవతెలంగాణ - నారాయణపేట

డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎంటీఓ ఆర్ఎస్ఐ శివశంకర్ సూచించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్‌లో ఎంటీఓ ఆర్ఎస్ఐ శివశంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఐ శివశంకర్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని, రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరా లు జరగకుండా సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని, వాహనానికి ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకా నిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్ర పరుస్తూ కండిషన్‌లో ఉంచుకోవాలని, సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల యొక్క మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మోటార్ వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ..
## ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్ పల్లి రాము



నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రామ పంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్‌పల్లి రాము అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో ధనంజయ గౌడ్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతినెల వేతనం వచ్చేటట్టు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు చెన్నప్ప జిల్లా ఉపాధ్యక్షులు సుశాంత్ మండల కార్యదర్శి హనుమంతు కార్మికులు నాగేష్ , కర్ని అంజప్ప, కనుకప్ప, రవీందర్ ,శివ, రఘు, శ్రీను ముగ్గంపూర్, వెంకటయ్య ,ముబారక్, (చిన్న పొర్ల) ఖాజీమ్ బాలప్ప , తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్ విజయవంతం

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని రైతు వేదిక భవనం లో ఈ నెల 27న సాక్షమ్ ఆధ్వర్యంలో శంకర కంటి హాస్పిటల్ వారిచే ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహి ంచారు. ఇందులో కంటి ఆపరేషన్ నిమిత్తం గుర్తించిన వారికి శంకర కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ నిర్వహించి మంగళవారం సాయంత్రం వాహనంలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వారిని చిన్న పొర్లలో విడిచి పెట్టినట్లు చిన్నపొర్ల మాజీ సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి తెలిపారు.



## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరెడ్డి



నవ తెలంగాణ - నారాయణపేట

రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివ రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపేట మండల పరిధిలోని అప్పక్ పల్లి గ్రామం వద్ద మారుతి మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పత్తి తీసుకువచ్చిన రైతులతో మాట్లాడుతూ ప్రభు త్వం మద్దతు ధర చెల్లించి పత్తిని కొనుగోలు చేస్తుందని అన్నారు. తేమ శాతం పేరుతో మిల్లర్లు రైతులకు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు, డైరెక్టర్లు శరణప్ప, వెంకటయ్య, మార్కెట్ యార్డ్ సెక్రటరీ, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 6 నుంచి..
# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే




నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా మధిర తహసిల్దార్ కార్యా లయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు చేయాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చుని అన్నారు. 150 కుటుంబాలకు ఒక




ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10 శాతం ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్‌లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే వివరాలు జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.... జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేస్తామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టికర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సూపర్ వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు.రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, నవంబర్ నెల చివరి వరకు ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసే వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను ప్రాప్తి చేయడం అంతే ముఖ్యమన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఇన్చార్జ్ సిపిఓ శ్రీదేవి, సివిల్ సప్లై డిఎం దేవదాస్, సివిల్ సప్లై జిల్లా అధికారి సుదర్శన్, మున్సిపల్ కమిషనర్లు సునీత, భోగి శ్వర్, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి అమ్ముకోవాలంటే.. కష్టాలు

- పత్తి వాహనాల వద్ద జాగరణ
- గంటలకొద్ది కొనుగోలు చేయని వైనం
- వాహనాల కిరాయి భారం



నవ తెలంగాణ - ఊట్కూర్

రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడి పత్తి పంట ను సాగు చేసి అమ్ముకోవాలన్న నా నా కష్టాలు పడితే గాని అనుకోలేని పరిస్థితి నెలకొన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క పండిన పత్తి పంటను కూలీలు దొరకక ఇబ్బందులు పడుతున్నామని పొలాల వారి తమ పొలాల్లో పత్తి ఏరుకొని పరిస్థితి ఎదురవుతుందని మరో పక్క ఒక కూలికి రోజుకు రూ.250 నుంచి రూ.350ల వరకు చెల్లించి పత్తిని తీయించుకునే పరిస్థితి నెలకొంది. కూలీలకు డబ్బులు చెల్లించవలసిన ఉంటుందని తక్కువ రేటుకు అయిన కూడా ఏరిన పత్తిని తక్కువ రేటుకు అమ్ము కునే పరిస్థితి నెలకొన్నదని రైతులు వాపోతున్నారు. దాదాపు 15 గంటల నుంచి 18 గంటల వరకు పత్తి అమ్మకానికి నిరీక్షించే పరిస్థితి. మండలంలోని తిప్రాస్ పల్లి గ్రామ శివారు దగ్గర పత్తి మిల్ కు మరోపక్క సీసీఐ కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని రైతులు ట్రాక్టర్లు ఆటోలో పత్తిని తీసుకువచ్చి నారాయణపేట మక్తల్ ప్రధాన రహదారిపై పత్తితో నిండిన వాహనాలు మంగళవారం దాదాపు రెండు కిలోమీటర్ల వరకు నిలిచాయి. సోమవారం మధ్యాహ్నం సాయంత్రం రాత్రి నుంచి వచ్చిన పత్తి వాహనాలు మంగళవారం మధ్యాహ్నం 12 గంటలైన పత్తిని అమ్ముకోలేని పరిస్థితి నెలకొన్నదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయం ఎక్కువగా కావ టంతో ట్రాక్టర్, ఆటో, బులెరో వాహనాల కిరాయ 50శాతం పెరుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్తిని కొనుగోలు చేయడంలో ఆలస్యం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. పత్తి మిల్ లో క్వింటాల్ కు రూ.6900 నుంచి రూ.7150 ధర పలుకుతుందని , సీసీఐ కొనుగోలు కేంద్రంలో తేమ శాతం కంప్యూటర్ లో ఫీడ్ అయి ఉంటుందని వాటికి అనుగుణంగానే ధర పలుకుతుందని అధికారులు అంటున్నారు. మరో పక్క గిట్టుబాటు ధర కూడా కొంతమేరకు తగ్గిపోయిందని రోజుకు ఒక్కొక్క ధర ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. పత్తి మిల్లులో పత్తిని అమ్ముకుంటే వెంటనే డబ్బులు ఇస్తున్నారని అదే సీసీఐ కేంద్రంలో అమ్మితే డబ్బులు రెండు,మూడు రోజులకు రైతుల అకౌంట్ లో వస్తాయని , దీంతో పత్తి పొలాల్లో పనిచేసిన కూలీలకు డబ్బులు చెల్లించవలసిన ఉండడంతో పత్తి మిల్లులో పత్తిని అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని ధన్వాడ మండలంలోని పాత పల్లి గ్రామానికి చెందిన చిన్న కురుమూర్తి , ఊట్కూర్ మండల పరిధిలోని అవుసలోని పల్లి గ్రామానికి చెందిన అంజి పేర్కొన్నారు.

### పత్తి తీసుకువచ్చిన వాహనాల వద్ద జాగరణ..

గ్రామాల నుంచి పత్తి మిల్‌లో , సీసీఐ కేంద్రాలకు పత్తిని అమ్ముకుందామని తదితర వాహనాలలో తీసుకువచ్చిన రైతుల నుంచి సకాలంలో కొను గోలు చేయకపోవటంతో నారాయణపేట మక్తల్ ప్రధాన రహదారి పక్కన వాహనాలు నిలుపుకొని రాత్రిపూట జాగారని చేసే పరిస్థితి నెలకొంది. రో డ్డు పక్కన వాహనాలు ఆపి ఉండడంతో ఎప్పుడు ఏమైతుందో అనే భయంతో ఉండే పరిస్థితి. నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామానికి చెం దిన రైతులు బాలప్ప .రవి . ధన్వాడ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కథలప్పలు పేర్కొ న్నారు. రాత్రి ,పగలు కంటికి రెప్పలా కాపాడుకొని అమ్ముకునే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.

### కొనుగోళ్లలో వేగం పెంచాలి..



సీసీఐ వారు తేమ నిబంధనలు సడలించాలి. రైతులకు అనుకూలంగా కొనుగోళ్లలో వేగవంతం చేయా లి. తీమా శాతం సడలించి తీసుకోవాలని మం త్రి చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. సీసీ ఐ అధికారులు మంత్రి హామీ మేరకు పత్తి రైతు లకు నష్టం జరగకుండా చూడాలి. పత్తి కొనుగోళ్లలో వేగవంతం కాకపోవటంతో రైతులకు వాహనాల కిరాయి భారంగా మారుతుంది.

- జీ. వెంకట్రామరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి.

### రాత్రినుంచి నిరీక్షించా..



పత్తిని అమ్ముకోవడానికి సోమవారం తీసుకురావడం జరిగింది. రాత్రి నుంచి మధ్యా హ్నం వరకు వేచి చూసే పరిస్థితి ఏర్పడింది.

- చిన్న కురుమూర్తి , రైతు , కొత్తపల్లి.

### ట్రాక్టర్‌లో పత్తి తె చ్చా..



సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తి అమ్ముకోవాలని సోమవారం సాయంత్రం ట్రాక్టర్‌లో తీసుకు వచ్చా. పత్తిని విక్రయించేందుకు వేచి చూసే పరిస్థితి నెలకొంది.

- బాలప్ప , రైతు , జాజాపూర్.

### గిట్టుబాటు ధర కల్పించాలి..



పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి. గంటల తరబడి వాహనాలను రోడ్డు పక్కన ఆపే పరిస్థితి నెల కొంది. తాము కూడ గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది.

- రవి, రైతు , జాజాపూర్ .



## ధ్వజస్తంబానికి పూజలు

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ఆదిశిల క్షేత్రం స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి తయారు చేసిన ధ్వజస్తంభాన్ని మంగళవారం తీసుకువచ్చారు. గుంతకల్ వాస్తవ్యులు భీమ్ రెడ్డి దాదాపు రూ. 5 నుంచి 6 లక్షల రూపాయల వ్యయంతో 42 ఫీట్ల ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రాగా స్తంభానికి ఇత్తడి తొడుగు చేయిస్తే శాశ్వతంగా ఉంటుందని దేవాలయ చైర్మన్ సూచించడంతో డిసెంబర్ 5న జరిగే ధ్వజస్తంభ ప్రతిష్ఠ అనంతరం ఇత్తడి తొ చేయిస్తారని తెలిపారు. దీంతో అచ్చంపేట నుంచి ప్రత్యేకంగా తయారు చేయించిన ధ్వజస్తంభాన్ని ప్రత్యేక వాహనంలో దేవాలయానికి తీసుకురాగా దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహల్లాదరావు,ఈవో సత్య చంద్రారెడ్డి, దాత భీమ్‌రెడ్డి, అర్చకులుపూజలునిర్వహించారు.త్వరలోధ్వజస్తంభప్రతిష్ఠ చేస్తున్నట్లు తెలిపారు.

## 31న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాక



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని బిజ్వారం గ్రామంలో వడ్డెర మైనర్ బాలిక కుటుంబీ కులను పరామర్శించడానికి బిజ్వారం గ్రామానికి ఈ నెల 30 న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాక వాయిదా పడినట్లు కొమ్ముల ప్రవీణ్ రాజ్ తెలిపారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 31న మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో మైనర్ బాలిక కుటుంబీకులను పరామ ర్శించడానికి తీన్మార్ మల్లన్న విచ్చేస్తున్నట్లు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని సామా జిక కార్యకర్తలు, రాజకీయ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, బీసీ నాయకులు, యువతపార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొ నాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా తీన్మార్ మల్లన్న జిల్లా కో కన్వీనర్ నీల నర్సింలు,కేటిదొడ్డి మండల్ కన్వీనర్ తిరుమలేష్ పాల్గొన్నారు.

## దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- జిల్లా అధ్యక్షులు కొమ్మ భరత్




నవతెలంగాణ - తాడూర్

తాడూరు మండలం అంతారం గ్రామంలో మంగళవారం ఉదయం డీ హెచ్ పీ ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్మ భరత్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దళితులకు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలని ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు అంబేద్కర్ అభయ హస్తం కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే దళితులకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు పూర్తవుతున్న నేటికీ ఆరు గ్యారెంటీ అమలుకు నోచుకోలేదని హామీలను గాలికి వదిలేసిందని ఇప్పటికైనా రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అందరికీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డీహెచ్‌పీఎస్‌నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొమ్ము ఠాగూర్, ప్రధాన కార్యదర్శిగా రాముడు, ఉపాధ్యక్షులుగా నాగరాజు, స్వామి, లక్ష్మయ్య, సహాయ కార్యదర్శులుగా అర్జున్, కృష్ణ య్య, అంజనేయులు, కోశాధికారిగా వెంకట్, మొత్తం 21 మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆర్థికసాయం



నవ తెలంగాణ - వెల్దండ

మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన గుర్రం కళమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతుంది. మంగళవారం బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాయకులు కళమ్మను పరామర్శించి ట్రస్టు సహకారంతో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలే రాజు , పోలే కృష్ణయ్య, తక్కలపల్లి మల్లయ్య, పెరుమానుల సుధాకర్ , కొప్పు జంగయ్య, నీరటి కృష్ణయ్య, సర్పంచ్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## డ్రోన్ సర్వే.. మాస్టర్ ప్లాన్

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో గద్వాల మున్సిపల్ పరిధిలో డ్రోన్ సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో డీటీసీపీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ బీ.ఎస్ కేశవులు, మున్సిపల్ అధికారులు, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా, మున్సిపాలిటీ సమస్యలు లేకుండా మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తున్నామని అన్నారు. భవిష్యత్ తరాలకు డిజి టల్ రూపంలో అందుబాటులో ఉంచడమే లక్ష్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకంలో భాగంగా జీఐఎస్ ఆధారిత ప్రణాళిక కోసం ఎంపికైన తెలంగాణలోని 20 మునిసిపాలిటీలలో ఒకటైన గద్వాల మున్సిపాలిటీలో డిజిటల్ మాస్టర్ సర్వే చేయడం కోసం సెలెక్ట్ చేసినట్లు తెలి పారు. గద్వాల్ మున్సిపాలిటీకి సంబంధించిన మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వేను లేటెస్ట్ టెక్నాలజీ, డ్రోన్ కెమెరాల సహాయంతో పూర్తిగా వివరాలతో తయారు చేస్తున్నామన్నారు. ప్రతిదీ చిత్రాలతో విభాగాల వారీగా సేకరించి బేస్ మ్యాప్ లను తయారు చేస్తారన్నారు.డ్రోన్ సర్వేల ద్వారా సేకరించిన ఖచ్చితమైన మ్యాపింగ్‌తో భవనాలు, రహదారులు, నీటి వనరులు, పార్కులు, మురుగు వ్యవస్థలు వంటి మౌలిక వసతుల స్థితిని పరిశీలించి, వాటి నిర్వహణ, అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు. కంప్యూటర్లో డ్రోన్ సర్వే పద్ధతులను పరిశీలించారు. డ్రోన్ ఎలా పని చేస్తుందో, మునిసి పాలిటీని మొత్తం స్థలాన్ని ఎలా కవర్ చేస్తుందో, ఆ డేటాను ఎలా ప్రాసెస్ చేస్తారో, డ్రోన్ సర్వేలో సమాచారాన్ని ఎలా వినియోగించాలోవివరంగా తెలుసుకున్నారు.ఈ మాస్టర్ ప్లాన్ సర్వే సాయంతో గద్వాల్ పట్టణం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీసీపీ అడిషనల్ డైరెక్టర్ రమేశ్‌బాబు, మున్సిపల్ కమిషనర్ దశరథ్, టౌన్ ప్లానింగ్ అదికారి కుర్మన్న, సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, డీటీపీసీ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'సర్పంచ్ పదవి ఏకగ్రీవం చేస్తే రూ.2 కోట్లు '




నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వచ్చే సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ పదవి ఏకగ్రీవం చేస్తే రూ. 2 కోట్లు ఇస్తాను ఆ డబ్బుతో గ్రామాభివృద్ధికి ఉపయోగపడుతుందన్న వార్త జోగులాంబ గద్వాల జిల్లాలో సంచలనం రేపుతోంది. వివరాలు ఇలా ఉన్నాయి. జోగులాంబ గద్వాల జిల్లలోని ఎర్రవెల్లి గ్రామపంచాయతీకి ఏకగ్రీవంగా సర్పంచ్‌గా తనను ఎన్నుకుంటే ఏకంగా ఒకేసారి రూ.2 కోట్లు ఇస్తానని ఆ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి చెప్పడంతో పాటు వాట్సాప్‌లో వైరల్ కావడం జిల్లాలో చర్చనీయ అంశం గా మారింది. సోషల్ మీడియాలో వచ్చిన పోస్టు వైరల్ అవుతోంది. పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ క ముందే గ్రామానికి చెందిన పూల మద్దిలేటి సర్పంచ్‌గా తనను ఎన్నుకోవాలని ఎర్రవెల్లి గ్రామ ప్రజల దృష్టికి తీసుకువెళ్తుండడం గమనార్హం. పోటీ లేకుండా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధి చేస్తానని, రూ.2 కోట్లు పంచాయతీ పరిధిలోని ప్రజలకు పండగల సందర్భంగా ఇస్తానని తెలిపారు. ప్రస్తుతం ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గతంలో సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులకు ఒక్కొక్కరికీ రూ.కోటి వరకు ఖర్చయి ఉంటదని, అందుకే ఏకంగా ఒకేసారి రూ.2 కోట్లు ఇస్తానని ఈ అభ్యర్థి చెప్పడం కరెక్టే అని ఎర్రవల్లి గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు.

## క్యూబా దేశంపై.. ఆంక్షలు ఎత్తివేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ



నవ తెలంగాణ - గట్టు

క్యూబా దేశంపై సామ్రాజ్యవాద అమెరికా సాగిస్తున్న ఆంక్షలు ఎత్తివేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ ఆధ్వర్యంలో సంఘీబావ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ క్యూబా దేశంపై సామ్రాజ్యవాద అమెరికా సాగిస్తున్న ఆంక్షలు ఎత్తివేయాలని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ - మల్దకల్



మండలంలోని సద్దలోని పల్లి గ్రామానికి చెందిన ఊరబాయి రామన్న 28/01/24న మధ్యాహ్నం 12:20కి బస్సు.. బైక్‌ను ఢీకొన్న విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన రామన్నను గద్వాల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. డాక్టర్ల సూచన మేరకు.. మెరుగైన వైద్యం కోసం కర్నూల్ గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. పార్థీవ దేహంను స్వగ్రామం సద్దనోన్ పల్లి స్వగృహం కు తీసుకు వచ్చారు. ఊరబాయి రామన్నకు ముగ్గురు కుమార్తెలు, వారికి పెళ్లిళ్ల కూడా చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## గుండెపోటుతో కూలి మృతి

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని తాటికుంట గ్రామానికి చెందిన బోయ తిమ్మన్న కుమారుడు మునిస్వామి(32) గుండె పోటుతో సోమవారం సాయ ంత్రం మృతి చెందాడు. ఎల్కూర్ గ్రామానికి పత్తి తీయడానికి కూలి పనికి వెళ్లగా మధ్యాహ్నం భోజనం తర్వాత నొప్పి వచ్చిందని గద్వాల ఆసుపత్రికి తీసుకొని వెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సమాచారం తెలుసుకున్న సింగిల్ విండో చైర్మన్ శేషంపల్లి తిమ్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, జయన్న గౌడ్ మంగళవారం ఆయన స్వగృహానికి చేరుకొని మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని పేర్కొన్నారు.

## దశదిన కర్మలో.. ఎమ్మెల్యే

నవతెలంగాణ - ధరూర్



మండల పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ,ఆలయం కమిటీ మాజీ, చైర్మన్ వెంకట్రామిరెడ్డి తండ్రి కీ.శే కొత్తమాలె లక్ష్మీ రెడ్డి దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలు వేసి నివాళులర్పించారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్‌గౌడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, వెంకట్రామరెడ్డి, నాయకులు భీమ్‌రెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలి

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తూ పకడ్బందీగా ఓటర్ జాబితా రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ.డీ.ఓ.సీ. లోని తన ఛాంబర్‌లో ముసాయిదా ఓటర్ జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసు కునేలా చర్యలు చేపట్టాలన్నారు. నవంబర్ 9, 10 వ తేదీలలో నిర్వహించే ప్రత్యేక క్యాంపియన్ తేదీలలో అన్ని పోలింగ్ బూత్‌లలో బీఎల్వోలు అందుబాటులో ఉంటారనీ, ఆ సమయంలో నూతన ఓటర్ల నమోదు, చేసుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.వో వీరభద్రప్ప, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్యూబాపై అమెరికా నిర్బంధాన్ని ఖండించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సోషలిస్టు క్యూబా దేశంపై గత 63 సంవత్సరాలుగా అమెరికన్ సామ్రాజ్యవాద నిర్బంధ , నిరంకుశ, అణచివేత విధానాలను ప్రపంచ కార్మిక వర్గం తీవ్రంగా ఖండించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి అ న్నారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్‌లో సీఐటీయూ అఖిల భారత కమిటీ పిలుపు మేరకు.. క్యూబా ప్రజలకు సంఘీభావంగా ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ భావజాలంతో ఏకీభవించని తమ నియంత్రణలో ఉండని దేశాలపై అనేక రకాల ఆంక్షలు విధిస్తూ ఆ దేశాలను ఆర్థికంగా దివాలా తీయడం ప్రభుత్వాలను కూల్చడం అమెరికా ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆయా దేశాలలోని సహజ వనరులు, చమురు నిక్షేపాలపై ఆధిపత్యం చలాయించాలని చూస్తున్నదని, స్వతంత్ర క్యూబా విద్యా, వైద్య రంగాలలో సాధించిన అభివృద్ధిని చూసి ఓర్వలేక వ్యవసాయ ఆర్థిక వాణిజ్య పరమైన ఆంక్షలను విధిస్తూ ఆ దేశాన్ని తీవ్ర ఆర్థిక అఘాతంలోకి నెట్టివేస్తోందని విమర్శిం చారు. క్యూబా ఆరోగ్య సంరక్షణ ,ఆహారం,వ్యవసాయ రంగాలకు వర్తించే విధం గా అమెరికా ఉద్దేశపూర్వకంగా నిషేధాలు, పరిమితులను అమలు చేస్తున్న దని విమర్శించారు. వీటి ఫలితంగా వ్యవసాయ విడిభాగాలు, నవజాత శిశువుల సంరక్షణకు వాడే కొత్త పరికరాల సరఫరాకు ఆటంకం కలిగిస్తున్నారని , దీంతో క్యూబా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్యూబా ప్రజలు తమ రోజు వారి జీవితం గడపడానికి అవసరమైన నిత్యావసరాలు సైతం అందకుండా అమెరికా తీవ్ర ఆంక్షలను అమలు పరుస్తున్నదని విమర్శించారు. గత 31 సంవత్సరాలుగా జనరల్ అసెంబ్లీ క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా ఆర్థిక వాణిజ్య, ఆహార దిగ్బంధానికి ముగింపు పలకాలనే తీర్మానాన్ని అత్యధిక మెజారిటీ ఆమోదించిందని, అయినప్పటికీ అమెరికా వెనుకకు తగ్గడం లేదని విమర్శించారు. అమెరికా విధించిన క్రిమినల్ దిగ్బంధనాన్ని వెంటనే తొలగించాలని , ఆ దిశగా అంతర్జాతీయ సమాజం కార్మిక




వర్గం క్యూబాకు అండగా నిలబడాలని కోరారు.అమెరికా సామ్రాజ్యవాద విధానాలకు, నిర్బంధానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయకపోతే ప్రపంచం మొత్తాన్ని ఏక ధ్రువ ప్రపంచంగా మరుస్తుందని హెచ్చరించారు. వసుదైక కుటుంబ భావనతో ప్రపంచ శాంతి కోసం జరిగే పోరాటాలు ఉద్యమాలలో కార్మిక వర్గం ముందుడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ,వీఓఏ సంఘం నాయకులు వెంకట్రామయ్య ,నాయకులు నరేష్ , బాబాన్నా , వీరెష్, భాష , నరసింహులు , రామాంజనేయులు , మహేష్ పాల్గొన్నారు.

# పకడ్బందీగా సర్వే నిర్వహించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్ 1 నుంచి 3 వ తేదీ వరకు ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో వెళ్లి ఇంటింటి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. సర్వే చేపట్టే ముందు గ్రామాలలో ప్రచారాలు నిర్వహించి సర్వే అధికారులకు అవసరమైన సమాచారం అందించే విధంగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టా పాస్ పుస్తకాలు సిద్ధంగా ఉంచుకోనేలా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. 6వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు ఇంటింటి సర్వే పక్కాగా చేపట్టి పూర్తిచేయాలని, సర్వే అనంతరం నవంబర్ 19 నుంచి 27వ తేదీ వరకు డేటా ఎంట్రీ పనులను ఎలాంటి తప్పులు లేకుండా చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులలో జిల్లా స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ రోజు మాస్టర్ ట్రేట్నర్ల ద్వారా శిక్షణ పొందుతున్న అధికారులు రేపటి నుంచి మండల స్థాయిలో సర్వే నిర్వహించి సిబ్బంది అందరికీ శిక్షణ అందించాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ లు సర్వే ఏవిధంగా చేయాలన్నది అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా అధికారులు తహసీల్దార్లు, ఎం.పీడీఓ లు, ఏపీఓ లు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.



## రూ.75వేల ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల/ధరూర్

ధరూర్ మండలంలోని కోతులగిద్ద గ్రామానికి చెందిన కె.గోవిందమ్మకు మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.75 వేల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగస్వామి , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యసేవల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వైద్య సేవల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ హెచ్చరించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్యాధికారులతో మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ధరూర్ మండలం ఉప్పేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంభవించిన మాతృ మరణాల పట్ల సంబంధిత వైద్యాధికాలతో సమీక్షించారు. ఉప్పేర ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సంభవించిన మాతృ మరణాల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు తిరిగి జరగకుండా జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. ఉప్పేర్ వైద్యాధికారికి షోకాస్ నోటీస్ జారీ చేయాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. మరణాలకు ముఖ్య కారణం రక్తహీనత, రవాణా సదుపాయం లేకపోవడం వల్ల సంభవించినట్లు డాక్టర్లు కలెక్టర్‌కు వివరించారు.హైరిస్క్ కేసులను నిర్లక్ష్యం వహించకుండా ఉన్నత ఆసుపత్రికి రెఫర్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎంబీబీఎస్ డాక్టర్ల కొరత కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయని, ఇందుకు అవసరమైన వైద్య అధికారుల నియామకాలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు ఇచ్చారు. అత్యవసర సమయాలలో అంబులెన్స్‌లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని,ఏఎన్ఎంలు, అంగన్వాడీలు గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి సమయాను కూలంగా వైద్య సలహాలతో పాటు మంచి పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, ప్రోగ్రాం ఆఫీసర్లు ప్రసన్న రాణి, గైనకాలజిస్ట్ దమయంతి, ప్రైవేటు ఆసుపత్రిలో ఘనకాలజిస్టులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కేటీదొడ్డి మండలానికి చెందిన వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణి లక్ష్మి, షాదీమూరక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గత ఎన్నికలలో ఆశీర్వదించి మరొక్కసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల తర్వాత కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కేటీదొడ్డి మండలంలోని పేదింటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కొందరు కళ్యాణ లక్ష్మి చెక్కులు రావు అని ప్రజలకు అపోహ కల్పిస్తున్నారని, అలాంటివి ఏమీ లేవు ప్రతి ఒక్కరూ కళ్యాణ లక్ష్మి చెక్కులకు నమోదు చేసుకోవాలని, మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి , షాదీమూరక్ చెక్కులను అందిస్తామన్నారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి అధికార పార్టీలోని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో భవిష్యత్తులో సీఎం సహకారంతో గతంలో గద్వాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నామని, భవిష్యత్తులో అదేవిధంగా మరింత అభివృద్ధి చేసుకునే విధంగా తనవంతు సహాయ శక్తుల కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

- కలెక్టర్ బీ. ఎం సంతోష్

జోగులాంబ గద్వాల



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులతో కలసి రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను గుర్తించాలన్నారు. కొత్త బ్లాక్ స్పాట్లను గుర్తించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు ఈ బ్లాక్ స్పాట్ల జాబితాను అందించాలని అన్నారు. హైవేల పక్కన ఉన్న మద్యం దుకాణాలు, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఎక్సైజ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ఆర్ అండ్ బీ శాఖ నుంచి అసిస్టెంట్ ఇంజినీర్(ఏఈ), పోలీసు శాఖ నుంచి ఒక అధికారి కలసి ఒక సమన్వయ బృందంగా పనిచే యాలన్నారు. ప్రధాన జాతీయ రహదారి జిల్లాలో ఉన్నందున నిర్మాణంలో ఏవైనా లోపాలు ఉన్న సరిచేయాలని, ప్రమాదాల ప్రాంతాలలో వెంటనే అందుబాటులో ఉండేలా అంబులెన్సులు, పెట్రోలింగ్ వాహనాలు, జేసీబీ, క్రేన్లు ఉండాలని సూచించారు. స్పీడ్ గన్ తనిఖీలు క్రమం తప్పకుండా రొటీన్ పద్ధతిలో కాకుండా ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రమాదాలకు ఆస్కారం ఉన్న మూలమలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, నిర్మాణ లోపాలను పరిష్కరించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాద ప్రాంతాలలో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు వాహనాల లోడ్ ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించాలని సూచించారు. ఆర్టీసీ డ్రైవర్లు, ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లు రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పోలీస్, ఆర్ అండ్ బీ, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల వంటి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ ప్రగతి, ఈఈ పీ.ఆర్ ఈఈ దామోదర్ రావు, జిల్లా రవాణా అధికారి వెంకట్ రమణ రావు, ఆర్ అండ్ బీ ఏఈలు, పోలీస్, రవాణా, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, ఆర్టీసీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఎక్సైజ్, డీ.ఆర్.డీ.ఓ అధికారులు తదితరులు, పాల్గొన్నారు.

## మీడియా అవార్డు-2024కు నామినేషన్ల స్వీకరణ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు.. ఓటర్ల విద్య, అవగాహనపై ఉత్తమ ప్రచారానికి 2024 సంవత్సరానికి మీడియా అవార్డుల కోసం భారత ఎన్నికల సంఘం వివిధ మీడియా సంస్థల నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి బీ.ఎం సంతోష్ తెలి పారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, టెలివిజన్, రేడియో, ఆన్‌లైన్/సోషల్ మీడియా విభాగాలు మొత్తం 4 కేటగిరీల్లో అవార్డులు ఉంటాయని, వివిధ మీడియా సంస్థల నుంచి నామినేషన్లకు 01.112024 లోపల జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాల యంలో సమర్పించాలని పేర్కొన్నారు. జనవరి 25 , 2024 న జాతీయ ఓటర్ దినోత్సవం రోజున ఈ అవార్డులను ప్రదానం చేస్తారని పేర్కొన్నారు. అ వార్డు కింద ప్రశంసాపత్రం, జ్ఞాపిక ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.ముఖ్యంగా ఎన్నికల ప్రక్రియలో ఓటర్లను పెద్ద ఎత్తున భాగస్వా ములను చేసేందుకు వారిలో ఓటుహక్కు వినియోగంపై చైతన్యం కలిగించడం, ఓటరుగా నమోదు వంటి వాటిపై ప్రత్యేక కథనాలు ప్రచురణ, ప్రసారం చేయడం ద్వారా ఓటర్ల అవగాహనకు విశేష కృషి చేసిన మీడియా సంస్థలకు భారత ఎన్నికల సంఘం ఈ అవార్డులను ప్రదానం చేయనున్నదని తెలిపారు. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చొరవ వంటి అంశాలపై ప్రచురితమైన, ప్రసారం చేసిన కథనాలను పరిగణలోకి తీసుకుంటుందని, ఎన్నికలకు సంబంధించిన ఖచ్చితమైన సమా చారాన్ని హైలెట్ చేసి ప్రచురణ, ప్రసారం చేసిన అంశాల ఆధారాలను, తదితర అంశాల ఆధారంగా ఉత్తమ ఎంట్రీల్ని ఎంపిక చేసి పురస్కారాలు అందిస్తారు. ఎంట్రీలకు సంబంధించి ప్రింట్ మీడియా న్యూస్ 2024 ఏడాదిలో ప్రింట్ మీడియా న్యూస్ ఐటమ్స్, ఆర్టికల్స్ ప్రచురితమైన కాలం సెంటీమీటర్ల వివ రాలను సాఫ్ట్ కాఫీ పీడీఎఫ్ లేదా న్యూస్ పేపర్, ఆర్టికల్స్ ఫుల్ సైజ్ ఫోటోకాఫీ, ప్రింట్ కాఫీ వివరాలను సమర్పించాల్సి ఉంటుందని, బ్రాడ్‌కాస్ట్ టెలివిజన్ లేదా రేడియో లైతే క్యాంపెయిన్‌కు సంబంధించిన సీడీ లేదా డీవీడీ లేదా పెన్‌డ్రైవ్ ద్వారా వివరాలు సమర్పించాలి. ప్రసారమైన అన్నిస్పాట్లు, న్యూస్ వివరాలను, ఓటరు అవగాహనకు సంబంధించిన న్యూస్ ఫీచర్లు లేదా ప్రోగ్రామ్‌లకు సంబంధి ంచిన సీడీ లేదా డీవీడీ లేక పెన్ డ్రైవ్ రూపంలో టెలికాస్ట్, బ్రాడ్ కాస్ట్ అయిన వ్యవధి, తేదీ,సమయం, ఫ్రీక్వెన్సీ వివరాలను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆన్‌లైన్ లేదా సోషల్ మీడియా ఎంట్రీలు పంపించే వారు ఓటరు అవగాహనకు సంబంధించిన ఆ నిర్దేశిత సమయంలో చేసిన పోస్టులు, బ్లాగ్స్, క్యాంపెయిన్లు, ట్వీట్లు, ఆర్టికల్స్ వంటి వాటి వివరాలను పీడీఎఫ్ సాఫ్ట్ కాపీ లేదా సంబంధిత వెబ్ లింక్ ద్వారా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అన్ని ఎంట్రీలు తప్పనిసరిగా 2024లో ప్రచురిం చబడి, ప్రసారం చేయబడి లేదా పోస్ట్ చేయబడి ఉండాలి.ఓటర్ల చైతన్యం, అవగాహనపై మీడియా అవార్డ్సు-2024 కు ఎంట్రీలు పంపేవారు ఆంగ్లం, హిందీ మినహా మిగతా భాషలకు సంబంధి ంచినవి ఆంగ్లం అనువాదంతో కలిపి ఇవ్వాలని సూచి ంచారు. ఎంట్రీలకి సంబంధించి మీడియా హౌస్ పేరు, అడ్రస్, టెలిఫోన్ నంబరు, ఫ్యాక్స్ నంబర్లు, ఇ-మెయిల్ అడ్రస్ స్పష్టంగా రాసి డీపీఆర్ఓ కార్యాల యంలో నవంబర్ 1వతేదీ సాయంత్రం 5గంటల లోపు అందజేయాలని కలెక్టర్ సూచించారు.